Sakshi

Dt 11/02/16

## పంజాగుట్ట టు బంజారాహిల్స్



**బంజారాహిల్స్:** హైదరాబాద్ మెట్రో రైలు పనుల్లో భాగంగా పంజాగుట్టలో తొలగించిన ఓ రావిచెట్టు . బంజారాహిల్స్‌లో దర్శనమిస్తోంది. దీనికి స్థానికులు అపురూపంగా చూసుకుంటూ రోజూ నీళ్లు పోసి పెంచుతున్నారు. నెలన్నర క్రితం మెట్రో పనుల్లో భాగంగా దీనిని తొలగించారు. స్థానికుల ఒత్తిడి మేరకు బంజారాహిల్స్ రోడ్ నెం.9లోని సెయింట్ ఆల్ఫోన్సస్ స్కూల్ సమీపంలో మెట్రోఅధికారులు దీనిని రీలోకేట్ చేశారు. మొత్తానికి ఎక్కడో పెరిగిన చెట్టు ఇక్కడ నీడనిచ్చేలా అధికారులు చేసిన ప్రయత్నం ఫలితాలనిస్తుంది.